జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
శనివారం 20 సెప్టెంబర్ 2025
పేజీలు : 10




# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి



నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ భవనంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు,ప్రధానమంత్రి ఆవాస్ యోజన ,ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుపై అధికారులు మరియు సంబంధిత శాఖలతో సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్బంగా జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా సాగేందుకు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని పనుల పురోగతిపై ఎంపీడీవోలు, ఎంపీఓలు,హౌసింగ్ విభాగానికి చెందిన ఏ.ఈలు, ఏపీఓలు,ఏపీఎంలు,పంచాయతీ కార్యదర్శులతో వివరాలు అడిగి ఇప్పటికే ఆమోదం పొందిన ఇళ్ల నిర్మాణాలు వివిధ కారణాల వల్ల ప్రారంభం కాని చోట్ల,అర్హులైన కొత్త లబ్ధిదారులను గుర్తించి ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ సమాచారం ఇందిరమ్మ కమిటీల ద్వారా కొత్త లబ్దిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని,ఇళ్ల నిర్మాణాలకు మార్కింగ్ పూర్తి చేసి పనులను ప్రారంభించేలా ప్రోత్సహించాలని లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం కోసం ఆర్థిక సమస్యలు ఎదుర్కోకుండా సెర్ప్, మెప్మా ద్వారా రుణాలు మంజూరు అయ్యేలా చొరవ చూపాలని

# పంటల హార్వెస్టింగ్ సమయానికి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి




జిల్లాలోని హార్వెస్టర్లు వారికి నిర్దేశించిన సమయానికే పంటల హార్వెస్టింగ్ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ నాయక్ ఖీమ్య నాయక్ ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ తన చాంబర్లో పంటలను హార్వెస్టింగ్ చేసే అంశంపై సంబంధిత అధికారులతో పాటు, పలువురు హార్వెస్టర్లతో పాటు సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని హార్వెస్టర్లు వారికి నిర్దేశించిన సమయానికే పంటలను హార్వెస్టింగ్ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఎస్సీ బాలుర వసతి గృహంలో రిపేర్ల కు అంచనాలు రూపొందించాలి





బాలానగర్ మండల కేంద్రం లో షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహ భవనం లో రిపేర్లు నిర్వహించుటకు అంచనాలు రూపొందించాలని పంచాయతీ రాజ్ ఈ ఈ ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బాలానగర్ మండలం లో ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహం, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, తెలంగాణ బాలికల గురుకుల, జూనియర్ కళాశాల ను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి





-ప్రధానమంత్రి ఆవాస్ యోజన,ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుపై సమీక్ష

-అధికారులు పనితీరుపై కలెక్టర్ అసంతృప్తి

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 19ప్రజా జ్యోతి** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ భవనంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు,ప్రధానమంత్రి ఆవాస్ యోజన ,ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుపై అధికారులు మరియు సంబంధిత శాఖలతో సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా సాగేందుకు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని పనుల పురోగతిపై ఎంపీడీవోలు, ఎంపీఓలు,హౌసింగ్ విభాగానికి చెందిన ఏ.ఈలు, ఏపీఓలు,ఏపీఎంలు,పంచాయతీ కార్యదర్శులతో వివరాలు అడిగి ఇప్పటికే ఆమోదం పొందిన ఇళ్ల నిర్మాణాలు వివిధ కారణాల వల్ల ప్రారంభం కాని చోట్ల,అర్హులైన కొత్త లబ్దిదారులను గుర్తించి ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ సమాచారం ఇందిరమ్మ కమిటీల ద్వారా కొత్త లబ్దిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని,ఇళ్ల నిర్మాణాలకు మార్కింగ్ పూర్తి చేసి పనులను ప్రారంభించేలా ప్రోత్సహించాలని లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం కోసం ఆర్థిక సమస్యలు ఎదుర్కోకుండా సెర్ప్, మెప్మా ద్వారా రుణాలు మంజూరు అయ్యేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు.అలాగే డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని,ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులను గుర్తించి జాబితాలు తక్షణమే సమర్పించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పథకాల అమలు వేగవంతం కావాలని, లబ్ధిదారులందరికి సమయానికి ప్రయోజనాలు చేరేలా చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని అధికారులు పనితీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు.పనులలో నిర్లక్ష్యం చేయడం,సమయానికి నివేదికలు అందించకపోవడం, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపించడం వంటి అంశాలపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసి,ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ పథకాలు ఆలస్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసి తక్షణ చర్యలు తీసుకుని పనితీరులో మార్పు తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడి సంగప్ప,పిడి డిఆర్డిఎ చిన్న ఓబులేసు,డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

## ఎస్టీ హాస్టల్స్ లో 16 నెలలుగా చెల్లించని మెస్ బిల్లులు.. మూసివేసి దశగా హాస్టళ్ళు

**28 నెలలుగా చెల్లించని హాస్టల్ అద్దె భవనాలు అద్దె**

**బిసి సంక్షేమ సంఘం జాతీయ అద్యక్షులు , రాజ్యసభ సబ్యులు ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్** : గత 16 నెలలుగా ఎస్టీ హాస్టల్స్ లో మెస్ బిల్లులు చెల్లించడం లేదని, అలాగే .. 28 నెలలుగా హాస్టల్ అద్దె భవనాలు అద్దె చెల్లించడం లేదని,దీనితో హాస్టళ్ళు మూసివేసి దశ లో ఉన్నాయని బిసి సంక్షేమ సంఘం జాతీయ అద్యక్షులు , రాజ్యసభ సబ్యులు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలా వెంకటేష్ తో కలిసి మాట్లాడారు.16 నెలల నుంచి రాష్ట్రంలోనే ఎస్టీ హాస్టల్స్, మెస్ బిల్లులు కూరగాయల చిల్లులు నిత్యవసర వస్తువులు చిల్లులు డబ్బులు చెల్లించబడలేదు. దీని మూలంగా హాస్టల్లో నిర్వహింది లేక ఇబ్బంది గురియితునారు హాస్టల్ వార్డెన్లు విద్యార్థులు ఇబ్బంది కలగకుండా అప్పులు తెచ్చి హాస్టల్లోనూ అతి కష్టంగా నిర్వహిస్తున్నారు కానీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత గల ఈ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం లేదు అప్పులకు వడ్డీలు కట్టలేక కూరగాయలు మాంసం గుడ్లు ఇతర నిత్యవసర వస్తువులు సప్లై చేసిన వారికి డబ్బులు ఇవ్వక పోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నరు..ఎస్సీ/ఎస్టీ/బీసీ హాస్టల్ అని అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి అద్దె భవనాలు యజమానులకు గత 28 నెలలుగా అద్దె బిల్లులు చెల్లించడం లేదు టోకెన్లు కూడా జారీ చేశారు కానీ బిల్లులు పాస్ చేయడం లేదు దీని మూలంగా ట్యాంకులో అప్పులు తెచ్చి భవనాలు కట్టిన వారికి బ్యాంకు చేస్తులు కట్టకపోవడంతో బ్యాంకుల భవనాలు స్వాధీనం చేసుకొని వేలం వేస్తాం అంటున్నారు.రాష్ట్రంలో ఎస్టీ కాలేజ్ హాస్టల్ లో సరిపోను లేక హాస్టల్ సీట్లు దొరకక చాలామంది గిరిజన బిడ్డలు చదువు కు దురమవుతున్నారన్నారు.50 ూ కాలేజీ హాస్టల్స్, 100 ఃఅ కాలేజీ హాస్టల్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేసారు.వవ సమావేశం లో గుజ్జ కృష్ణ,అనంతయ్య,నంగగోపాల్,శివకుమార్ యాదవ్,రవి యాదవ్,నరేష్ గౌడ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ ఫిర్యాదుపై తక్షణమే స్పందించి విచారణ వేగవంతం చేయాలి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సైబర్ నేరాల దర్యాప్తు, కేసుల పురోగతి పై ఎస్పీ సమీక్ష సమావేశం**

**జగిత్యాల** : సైబర్ క్రైమ్ ఫిర్యాదుపై తక్షణమే స్పందించి విచారణ వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.జిల్లాలో నమోదు ఆయన సైబర్ నేరాల కేసుల విచారణ, దర్యాప్తు వేగవంతం చేయడం లక్ష్యంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా లో నమోదు అవుతున్న సైబర్ నేరాల సంఖ్య , సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తు పురోగతి, నిందితుల పట్టివేత,బాధితులకు అందుతున్న సహాయ చర్యలపై ఎస్పీ సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయని, ప్రతి పోలీస్ అధికారి సైబర్ నేరాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి వెంటనే కేసు నమోదు చేసి, బాధితుల డబ్బులు ఫ్రీజ్ చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో లో నమోదైన సైబర్ క్రైమ్ కేసుల ను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని సి.ఐ లకు సూచించారు. అలాగే జిల్లా సైబర్ సెల్ తో ప్రతి పోలీస్ స్టేషన్ అదికారులు సమన్వయం తో పని చేయాలని,తాజా సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కలిగి ఉండాలని, బ్యాంకింగ్ మోసాలు, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ అకౌంట్ హ్యాకింగ్, లాటరీ మోసాలు, ఉద్యోగాల పేరుతో డబ్బులు దోచుకోవడం వంటి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని వీటి పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 గురించి ప్రజల్లో మరింత ప్రచారం చేయాలని అన్నారు.పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన సదస్సులు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ, సి.ఐ లు అనిల్ కుమార్,సురేష్,రామ్ నరసింహా రెడ్డి,సుధాకర్, కరుణాకర్,రవి, సైబర్ క్రైమ్ ఎస్.ఐ కృష్ణ, సైబర్ క్రైమ్ వింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన కె.హిమబిందు



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** శ్రీరంగాపూర్ ఎస్సైగా కె. హిమబిందు శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. శ్రీరంగాపూర్ నూతన ఎస్సై పదవి బాధ్యతలు స్వీకరించిన హిమబిందు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హిమబిందు వనపర్తి జిల్లా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ 2వ ఎస్సైగా విధులు నిర్వహిస్తూ శ్రీరంగాపూర్ కు బదిలీపై వచ్చారు. శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీపై వెళ్లారు. శాంతిభద్రతల పరిరక్షణకు శ్రీరంగాపూర్ మండల ప్రజలు సహకరించాలని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తూ ఆమె ప్రజలను కోరారు.

## గిరిజన శాఖ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 19ప్రజా జ్యోతి** రాష్ట్ర గిరిజన శాఖ మంత్రిని ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్బంగా ఎస్టీ రహదారుల నిర్మాణానికి 20 కోట్ల మరియు గిరిజన భవన నిర్మాణానికి 3 కోట్లు మరియు నాగర్ కర్నూల్ నియోజికవర్గం లో శాదీఖానా నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో ఉతర్వులు జారీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.

## ఆరోగ్యం, స్వచ్ఛత మనందరి భాద్యత

**స్వచ్ఛత హి సేవా పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**జగిత్యాల** : ప్రస్తుత జీవన విధానంలో ఆరోగ్యం స్వచ్ఛతను పాటించడం మనందరి బాధ్యత అందుకే ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి ఆరోగ్య సూత్రాలు పాటించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సూచించారు.శుక్రవారం కలెక్టరేట్లో స్వచ్ఛత హి సేవా పక్షోత్సవాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఎవరి కుటుంబం పరిధిలో వారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దాదాపు దరిచేరవని తెలిపారు. ప్రతి గ్రామంలో వ్యక్తిగత పరిశుభ్ర తతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. స్వచ్ఛత హీసేవా కార్యక్రమాలను సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు జగిత్యాల జిల్లాలోని అన్నీ గ్రామలలో నిర్వహించాల్సిన కార్యక్రమాలు చెత్త నిల్వ ప్రదేశాలను గుర్తించి పరిశుభ్రంగా,పాఠశాలలు, ఏడబ్ల్యూసి, పీహెచ్సి, మార్కెట్, పబ్లిక్ ప్లేసేస్, దేవాలయాలు, శుభ్ర పరచడం, ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు పరిశుభ్రతా అవగాహన కార్యక్రమాలు, ఎం పి హెచ్

# సేవా నిరతికి నిదర్శనం సదుర్ల బుచ్చన్న..



లక్ష్మీపల్లి పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్టీల్ ప్లేట్ల పంపిణీ..
పేద విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలి..
ఇంచార్జి హెచ్ యం లయన్ అశ్విని చంద్రశేఖర్

**దేవరకద్ర 19 ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లయన్ అశ్విని చంద్రశేఖర్ కోరారు. మహబూబ్ నగర్ కు చెందిన సామాజిక సేవా కార్యకర్త, నందిని మొబైల్స్ అధినేత , న్యాయ వాది సదుర్ల బుచ్చన్న తన స్వ%శీ%త ఖర్చుతో శుక్రవారం లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు అధ్యక్షత వహించిన పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు పరిశుభ్రమైన , ఆరోగ్యకరమైన భోజన వాతావరణాన్ని కల్పించేందుకు అవసరమైన స్టీల్ ప్లేట్ల ను ప్రదానం చేసిన సామాజిక సేవా కార్యకర్త సదుర్ల




బుచ్చన్న ను అభినందించారు. దాతృత్వ కార్యక్రమాల్లో భాగంగా సమాజంలో పేదరికాన్ని, వెనుకబాటు తనాన్ని తగ్గించ డానికి బుచ్చన్న చేస్తున్న కృషి ప్రశంసనీయం అన్నారు. పేద విద్యార్థులకు బుచ్చన్న తనదైన శైలిలో సేవలు అందించడం సంతోషదాయకం అన్నారు. దాత సదుర్ల బుచ్చన్న మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధి కి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల ను మరింతగా విస్తరించేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సామాజిక సేవా కార్యకర్త , నందిని మొబైల్స్ అధినేత , స్టీల్ ప్లేట్ల దాత సదుర్ల బుచ్చన్న, వేణుగోపాల్ లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కె. మురలీ ధర్, అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి, ఆశ్ర ఖాద్రి, కావాలి సుజాత,కమల్ రాజ్, మదన్ మోహన్, గ్రామస్తులు వెంకట్రాములు , వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.


# సీఎంఆర్ గడువులోపు ఎఫ్.సి.ఐ కి అప్పగించాలి



- మిల్లర్లను ఆదేశించిన అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** రబీ సీజన్ 2024-25 ధాన్యం సేకరణ కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీలను నిర్ణిత గడువులో ఎఫ్.సి.ఐ కి అప్పగించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం వనపర్తి జిల్లాలోని చిట్యాల గ్రామ పరిధిలోని లక్ష్మీ నరసింహా ఇండస్ట్రీస్, సురక్ష రైస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. రబీ 2024-25 సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీలను వేగవంతం చేయాలని ఆయన మిల్లర్లకు సూచించారు. వరి ధాన్యం సేకరణ ప్రక్రియలో మిల్లింగ్, సీఎంఆర్ డెలివరీ అనేది ఒక కీలకమైన దశ అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా బియ్యాన్ని ఎఫ్.సి.ఐ. గోదాములకు తరలించాలని ఆయన ఆదేశించారు. ఈ ప్రక్రియలో జాప్యం జరిగితే ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు. సకాలంలో సీఎంఆర్ డెలివరీ చేయడంలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అయితే మిల్లర్లు కూడా తమవంతు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా, ధాన్యం నిల్వలు, మిల్లింగ్ సామర్థ్యం, ఇప్పటివరకు డెలివరీ చేసిన బియ్యం వివరాలను ఆయన పరిశీలించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ డిప్యూటీ మేనేజర్ జగన్ మోహన్, జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్ సైతం పాల్గొన్నారు. ధాన్యం సేకరణ, సీఎంఆర్ డెలివరీ ప్రక్రియను పర్యవేక్షించడంలో వారి పాత్ర ప్రాముఖ్యతను అదనపు కలెక్టర్ వివరించారు. సివిల్ సప్లై అధికారులు సీఎంఆర్ డెలివరీలలో పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ, రైస్ మిల్లర్ల మధ్య సమన్వయం చాలా అవసరమని, దీనివల్ల సీఎంఆర్ లక్ష్యాలను సకాలంలో చేరుకోవచ్చని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా అమ్మవారికి పూజలు ..



**దేవరకద్ర సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి** మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో భక్తులు పూజా కార్యక్రమం చేశారు. ఆలయ అర్చకులు హరి శంకర్ శర్మ అమ్మవారికి అభిషేకం చేసి పూలతో పట్టు వస్త్రాలతో అలంకారాలు చేశారు. ఈ పూజ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు కుంకుమార్చన కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వీట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా స్వాగతం..








**దేవరకద్ర సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి** దేవరకద్ర నియోజకవర్గంలోని విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ బ్రాంచి విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయంతి ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు బాలేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, కన్నయ్య శెట్టి మరియు డాక్టర్ కె సుధాకర్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ కాంత్ రెడ్డి, మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమబద్ధమైన జీవితం అలవాటు చేసుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సుధాకర్ మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని అందుకు అనుగుణంగా శ్రమించాలని సూచించారు. ఎలక్ట్రికల్ బ్రాంచి అధిపతి యాకుబ్ గారు మాట్లాడుతూ కళాశాలలో ఉన్న అన్ని సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకొని ముందుకు సాగాలన్నారు.అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.

# పంటల హార్వెస్టింగ్ సమయానికి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి

– అదనపు కలెక్టర్ రెవెన్యూ నాయక్ భీమ్యా నాయక్




**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** జిల్లాలోని హార్వెస్టర్లు వారికి నిర్దేశించిన సమయానికే పంటల హార్వెస్టింగ్ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ నాయక్ భీమ్యా నాయక్ ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ తన చాంబర్లో పంటలను హార్వెస్టింగ్ చేసే అంశంపై సంబంధిత అధికారులతో పాటు, పలువురు హార్వెస్టర్లతో పాటు సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని హార్వెస్టర్లు వారికి నిర్దేశించిన సమయానికే పంటలను హార్వెస్టింగ్ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలా కాదని హార్వెస్టర్లు పంటలు పచ్చిగా ఉన్నప్పుడే హార్వెస్ట్ చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పంట పచ్చిగా ఉన్నప్పుడు కోయడం వల్ల వరి కొనుగోళ్ల సమయంలో తేమ శాతం లో రైతులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. కాబట్టి ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని హార్వెస్టింగ్ చేసేవారు తమకు అధికారులు కేటాయించిన సమయంలోనే పంటను కోయాలని ఆదేశించారు. రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేయాలంటే అది ఎఫ్ ఏ క్యూ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని, అందులో తేమశాతం కూడా కీలకమని చెప్పారు. నిర్దేశించిన సమయంలో హార్వెస్ట్ చేసేటప్పుడు కూడా ఫ్యాన్ స్పీడ్ అధికారులు నిర్దేశించిన విధంగానే ఉండాలని ఆదేశించారు. ఇష్టానుసారంగా హార్వెస్ట్ చేసే వారిపై రవాణా శాఖ దృష్టి సారించాలని ఆదేశించారు. సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, పౌరసరఫరాల సంస్థ డిఎం జగన్ మోహన్, డిటిఓ మానస, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సభ విజయవంతం చేయండి





సభ స్థలిని పరిశీలించిన మాజీ మంత్రులు

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఈనెల 28వ తేదీన బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, అచ్చంపేట నియోజకవర్గం బి ఆర్ఎస్ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, సమక్షంలో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మీడియా సమావేశంలో మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కేటీఆర్ పర్యటనను పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు తరలివచ్చి కేటీఆర్ సభను విజయవంతం చేయాలని అచ్చంపేట నియోజకవర్గం బి ఆర్ ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని ఎన్ని సమస్యలు వచ్చినా మీ వెంట ఉండి కాపాడుకుంటామని అచ్చంపేట నియోజకవర్గంలోని బి ఆర్ ఎస్ క్యాడర్ కు మాజీ మంత్రులు భరోసా కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు కెసిఆర్ వెంటే ఉన్నారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. నాయకులు కార్యకర్తలు ప్రలోభాలకి లొంగకుండా.. భయభ్రాంతులకు గురై పార్టీని వీడవద్దని సూచించారు. అనంతరం మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు కలిసి కేటీఆర్ బహిరంగ సభ స్థలిని పరిశీలించారు.

**స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం : మాజీ మంత్రులు**



కేటీఆర్ సభను భారీగా తరలిరావాలని.. రాబోయే స్థానిక ఎన్నికలు అచ్చంపేట నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. నాయకులు పార్టీ లో వస్తుంటారు పోతుంటారు.. కానీ పార్టీ ఎక్కడికి వెళ్లదని అచ్చంపేట బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శనీయమన్నారు.. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ వెళ్లిన ఆయన వెంట ఎవ్వరు వెళ్లలేదని పార్టీ ముఖ్యమని అచ్చంపేట నియోజకవర్గంలోని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు రుజువు చేయడం హర్షించదగ్గ విషయమని మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు వివరించారు.. కేటీఆర్ 28వ తేదీన వచ్చే బహిరంగ సభను పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి సరైన గుర్తింపు లభిస్తుందని మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే లు మర్రి జనార్దన్ రెడ్డి జైపాల్ యాదవ్ వారు వ్యాఖ్యానించారు. మీడియా సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు కేతావత్ తులసిరాం, ఎడ్ల నరసింహ గౌడ్, అమ్రాబాద్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, బల్మూర్ మండల సీనియర్ నాయకులు కర్ణాకర్ రావు, కౌన్సిలర్లు అంతటి శివ, రమేష్ రావు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మల్లెల పాపయ్య కుంట మట్టి రోడ్డు మరమ్మతులు చేపట్టాలి..



దేవరకద్ర సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి దేవరకద్ర మున్సిపాలిటీ లో మల్లెల పాపయ్య కుంట మట్టి రోడ్డు గుంతలు గుంతలు ఉండడం వల్లన వెళ్లే వాహనాలకు చాలా ఇబ్బంది కరంగా మారింది అలాగే రైతులు పొలాలకు వెళ్లాలంటే ఇరువైపులా కంప చెట్లు ఉండడం వలన వచ్చే వాహనాలకు చాలా ఇబ్బందికరంగా అయిన్నది అందుగ్గాను ఒకసారి గమనించి దీని వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు సమస్యలను పరిష్కరించాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## నూతన బోర్ మోటర్ ప్రారంభం



**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని వివేకానంద కాలనీలో త్రాగడానికి సరైన మంచినీటి సదుపాయం లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయాన్ని గురించి తెలుసుకున్న భాజపా జిల్లా నాయకులు కురువ కృష్ణ తాగునీటి సమస్య గురించి చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డికి తెలియజేయడంతో స్పందించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంటనే ఎంపీ నిధుల ద్వారా బోరు వేయించి శుక్రవారం మోటారును ప్రారంభించారు. కాలనీవాసుల త్రాగునీటి సమస్యను తీర్చిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి త్రాగు నీటి సమస్య పరిష్కారంలో చొరవ చూపిన భాజపా జిల్లా నాయకులు కురువ కృష్ణకి కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బోరు మోటారు ప్రారంభించిన సందర్భంగా భాజపా జిల్లా నాయకులు కురువ కృష్ణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎంపీ నిధుల నుండి గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వెంకటేష్, బాలరాజు,ఆంజనేయులు,రాజు, అరుణ్, పాల్గొన్నారు

## మూగ జీవికి వైద్యం చేయించి మానవత్వం చాటుకున్న సుధాకర్ గౌడ్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 19:** నేటి సమాజంలో ఎవరైనా మనుషులకు యాక్సిడెంట్ తో రోడ్ల మీద పడితే చూస్తూ పక్కకు వెళ్ళే మనుషులు ఉన్నారు.కానీ ఐజ మండల కేంద్రంలో మూగజీవులైనటువంటి ఆవులు రోడ్ల మీద తిరుగుతూ ఉండగా ఏదో గుర్తుతెలియని వాహనం ఆవుని ఢీకొట్టగా ఆవు కాలికి గాయమై పురుగులు పట్టడంతో ఆ మూగజీవిని చూసి చలించి పోయిన జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం చిన్నతండ్రపాడు గ్రామానికి చెందిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి సుధాకర్ గౌడ్ ఆ ఆవుకి ట్రీట్మెంట్ చేయడానికి వెటర్నర్ డాక్టర్ నరసింహారెడ్డి ని పిలిపించి, ఆవుకి ట్రీట్మెంట్ చేయించి తన మానవత్వాన్ని చాటుకున్నాడు.సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ,ఆవుల యజమాన్యులు ఆవులను విచ్చల విడిగా వదిలేయడం వల్ల వాహనాలు తగిలి గాయాలు అవుతున్నాయి. ఆవులకు గాయాలు అవ్వడమే కాకుండా వాహనదారులు కూడా ప్రమాదమైన స్థితిలో పడే అవకాశం ఉంది కాబట్టి వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా చూసుకొని వాహనాలు నడపాలని,మూగ జీవాలను కూడ కాపాడండి అని తెలిపారు.

# పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలి:

జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

**గద్వాల సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):**పత్తి కొనుగోళ్లు సాఫీగా జరిగేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో వ్యవసాయ,మార్కెటింగ్,ప్రణాళిక శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రైతులకు మద్దతు ధర కింద తగిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో తూకం,చెల్లింపుల్లో పారదర్శకత పాటించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని, అవసరం మేరకు గద్వాలలో రెండు,అలంపూర్ లో ఒకటి చెప్పున మూడు పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అక్టోబర్ మాసం చివరి వారం నుండి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించే విధంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.పత్తి



తేమశాతం 8 వరకు ఉండాలని,పత్తి కొనుగోలుకు కిసాన్ యాప్ డౌన్లోడ్ చేసుకోని రైతులు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా వ్యవసాయ విస్తీర్ణాధికారులకు శిక్షణ ఇవ్వాలన్నారు.ఈ యాప్ ద్వారానే రైతులు స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, వ్యవసాయ శాఖ ఏడి సంగీత లక్ష్మి,సీసీఐ అసిస్టెంట్ మేనేజర్ దిలీప్,లీగల్ మెట్రాలజీ, పోలీస్,ఫైర్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేయర్లు భూ సర్వేలను వేగవంతంగా పూర్తి చేయాలి

– అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ఖీమ్యా నాయక్



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** భూ రికార్డుల నిర్వహణ మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సర్వేయర్లు భూ సర్వేలను వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శుక్రవారం ఐ.డి. ఒ .సి లోని తన చాంబరులో అదనపు కలెక్టర్ జిల్లాలోని మండల సర్వేయర్లతో భూ రికార్డుల సర్వే, భూమి సంబంధిత సమస్యల పరిష్కారంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎఫ్–లైన్ దరఖాస్తులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని మండల సర్వేయర్లను ఆదేశించారు. అంతేకాకుండా, భూసేకరణకు సంబంధించిన సర్వే పనులను కూడా వేగవంతం చేయాలని సూచించారు (అసైన్డ్ ల్యాండ్స్), భూదాన భూములు, ప్రభుత్వ భూములకు సంబంధించిన జిఐఎస్ మ్యాపింగ్ పనులను పూర్తి చేయాలని, అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సర్వేయర్లకు స్పష్టం చేశారు. ఈ పనులన్నింటినీ సకాలంలో పూర్తి చేయడం ద్వారా భూ రికార్డుల నిర్వహణ మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎ.డి. సర్వే ల్యాండ్ బాలకృష్ణ, అన్ని మండలాల సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఎస్.సి.బాలుర వసతి గృహం లో రిపేర్ల కు అంచనాలు రూపొందించాలి



– తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల లో మెనూ పాటించకపోవడం తో ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 18 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** బాలానగర్ మండల కేంద్రం లో షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహ భవనం లో రిపేర్లు నిర్వహించుటకు అంచనాలు రూపొందించాలని పంచాయతీ రాజ్ ఈ ఈ ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బాలానగర్ మండలం లో ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహం, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, తెలంగాణ బాలికల గురుకుల, జూనియర్ కళాశాల ను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహం ను అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాలు కురిసినప్పుడు బయట పొలాలు, రోడ్డు పై నుండి వరద నీరు వసతి గృహంలోని కిచెన్, వాష్ రూమ్ చుట్టుపక్కల వచ్చిన చేరి బురద తో విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం గమనించి, వసతి గృహంలో బయట నుండి వచ్చే వరద నీరు పోయేందుకు డ్రైనేజీ పైప్ లైన్ రోడ్డు వెంబడి ఉన్న కచ్చా డ్రైన్ కు కలపాలని ఇందుకు అంచనాలు వేయాలని పంచాయతీ రాజ్ ఈఈ ని ఆదేశించారు. అదేవిధంగా వసతి గృహం బయట పొలంలో ఉన్న బావి నుండి నీరు వస్తున్నందున బావి యజమాని తో మాట్లాడి పూడ్చి వేసేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ను ఆదేశించారు. వసతి గృహం ఆవరణలో వర్షం నీరు నిలవకుండా కాంక్రీట్, వసతి గృహ గదుల్లో ఫ్లోరింగ్, కిటికీలు, తలుపులు, కలరింగ్, ఇతర రిపేర్లకు అంచానాలు రూపొందించి నిధుల మంజూరుకు సమర్పించాలని పంచాయతీ రాజ్ ఈ ఈ ని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో అక్షయపాత్ర ద్వారా వచ్చిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో భోజనం ఎలా ఉంది? అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గత సంవత్సరం వచ్చిన పదవ తరగతి ఫలితాలను గురించి కలెక్టర్ పాఠశాల హెడ్ మాస్టర్ ను అడిగారు. గత సంవత్సరం 91 శాతం ఉత్తీర్ణులు అయ్యారని కలెక్టర్ కు వివరించారు. ఈ విద్యా సంవత్సరం లో 100 శాతం ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులను కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద డైనింగ్ హాల్ నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. దీంతో డైనింగ్ హాల్ షెడ్ కు వెంటనే ఎస్టిమేట్స్ రూపొందించాలని పంచాయతీ రాజ్ ఈ.ఈ ని ఆదేశించారు. అనంతరం తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వంటగదిలోకి వెళ్లి విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈరోజు మెనూ ఏంటి ఏమీ వండినారు అని అడిగారు. క్యారెట్ కు బదులు టమాటా వండినట్లు తెలిపారు. మెనూ ప్రకారమే పౌష్టికాహారం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. బాలికలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. తహశీల్దార్, ఎం.పి.డి. ఓ లు పర్యవేక్షణ చేయాలని సూచించారు స్టోర్ రూం, కూరగాయలు భద్రపరిచే రూం ను సందర్శించారు. మెనూ ప్రకారం మంచి భోజనం అందించాలని, తాజా కూరగాయలు, ఆకుకూరలు, ఎప్పటికప్పుడు సరుకులు అందించేలా కాంట్రాక్టర్ కు సూచించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు పంచాయతీరాజ్ ఈ.ఈ శ్రీనివాసరెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు సునీత, తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి ఎం.పి.డి.ఓ అనిల్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పోషణ మాసం సంపూర్ణ ఆరోగ్య లక్ష్యం



**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహబూబ్నగర్ అర్బన్ సిడిపిఓ రాధిక పోషణ మాస మహోత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ రాధిక మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాస మహోత్సవాలు జరుపుకోవాలని తెలిపారు. పోషణ మాస ప్రధాన లక్ష్యం సంపూర్ణ ఆరోగ్యమని అన్నారు. సమతుల ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజువారి ఆహారంలో నూనె కొవ్వు పదార్థాలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవద్దని జంక్ ఫుడ్ తినరాదని తెలిపారు. అందువల్ల చాలామంది స్థూలకాయంతో బాధపడుతున్నారని అందువల్ల మరిన్ని అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని అన్నారు రోజువారి ఆహారంలో ఉప్పు నూనె చక్కెర తక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో సునీత,పద్మావతి విద్యార్థులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల ఐక్యతే సురవరం కు నిజమైన నివాళులు

**-సిపిఐ నాయకుడు చాడ వెంకటరెడ్డి**

**-పేదల కోసమే బ్రతికిన నాయకుడు సురవరం**


**-సిపిఐ నాయకుడు పల్లా వెంకటరెడ్డి**



**నాగర్ కర్నూల్ (టౌన్) : సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంటు సభ్యుడు మహా నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి తన జీవితంలో తుది శ్వాస వరకు కమ్యూనిస్టుల ఐక్యతనే కోరుకున్నారని,మన దేశంలో ఉన్న కమ్యూనిస్టు పార్టీల ఐక్యం కావడమే సురవరం సుధాకర్ రెడ్డి కి నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళమవుతావని సి.పి.ఐ జాతీయ నాయకులు చాడ వెంకట్ రెడ్డి,పల్లా వెంకట్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సాయిగార్డెన్లో జరిగిన సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి జీవితమంతా ప్రజల కోసమే బ్రతికాడని తన జీవితమంతా ప్రజలదే అన్నంతగా ఆయన జీవన పరిణామ క్రమమం సాగిందని,అంతరాలు లేని సమాజం రావాలని డబ్బు కులము ప్రాంతము హెూదా మతం ఇవేవీ మనుషుల మధ్య విభజన రేఖలు గీయడానికి వీలు లేదని,అంతరాలులేని సమాజస్థాపనే తన జీవిత ధ్యేయంగా బతికినన్ని నాళ్ళు ఎర్రజెండా నీడలో పీడిత తాడిత ప్రజల సమస్యల విముక్తికై అహర్నిశల పోరాడిన మహావీరుడు సురవరం సుధాకర్ రెడ్డి అన్నారు. దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం చీలిక తర్వాత కమ్యూనిస్టు పార్టీలు మెలమెల్లగా బలహీనపడుతూ వస్తున్నాయని ఇది దేశప్రగతికి అత్యంత ప్రమాదకరమని దాని పరిణామాలు నేడు మనం చూస్తున్నామన్నారు. సురవరం ఏ రాష్ట్రానికి వెళ్లిన ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఒక ప్రత్యేకమైన అనుబంధం కలిగినఉన్న వ్యక్తి అని, జిల్లాలో సమస్యల పరిష్కారం కోసం పోరాటాల రూపకల్పన చేసిన రూపశిల్పి సుధాకర్ రెడ్డి అని అన్నారు.జిల్లాలో సాగునీరు ప్రాజెక్టులు,అభివృద్ధి కార్యక్రమాలు అన్నిటిలోనూ సురవరం ఆలోచన ఇమిడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మురళి,భాస్కరరావు మారేడు శివశంకర్, శ్రీనివాసులు శంకర్ గౌడ్,బండి లక్ష్మీపతి,. మల్లయ్య, రవీందర్, బొల్లెద్దుల శీను,తుమ్మల శివుడు,కృష్ణాజి,ఎం.డి. ఖుత్బుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ పోస్ట్ ఆఫీస్ ను తిరిగి పునరుద్ధరించాలి

**- అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ రాష్ట్ర కార్యదర్శి జిటి శ్యామ్**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** వనపర్తి పట్టణంలోని గాంధీ చౌక్ లో సబ్ పోస్ట్ ఆఫీస్ ను తిరిగి పునరుద్ధరించాలనిఅంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ రాష్ట్ర కార్యదర్శి జిటి శ్యామ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ లో పోస్టల్ సూపరింటెండెంట్ ను కమిటీ సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 58 సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తూ వచ్చిన పోస్ట్ ఆఫీస్ ను ప్రజాభిప్రాయం లేకుండానే ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోకి రాత్రికి రాత్రి తరలించారని విమర్శించారు. పట్టణంలోని గాంధీచౌక్, పాతకోట, హరిజనవాడ, గాంధీనగర్, చాకలి వీధి, బ్రాహ్మణ వీధి, రాయిగడ్డ వీధి, పాత బజార్, చిట్యాల పరిసర గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రత్యేకించి వృద్ధులు, మహిళలు, చిరు వ్యాపారులు, రైతులు పోస్టల్ సేవలపై ఆధారపడి ఉన్నారని, వెంటనే సబ్ పోస్ట్ ఆఫీస్ ను గాంధీ చౌక్ లో ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆయన కోరారు.

# 2002,2025 ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**:రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**




**గద్వాల సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):**2002,2025 ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుండి ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు/ కలెక్టర్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, 2002,2025 ఓటరు జాబితాల సరిపోల్చే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఓటర్ల జాబితాల మధ్య విశ్లేషణ, మ్యాచింగ్, బ్యాచింగ్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా పరిశీలనను వ్యవస్థీకృతంగా నిర్వహించేందుకు 4 కేటగిరీలుగా విభజించి తదనుగుణంగా నిర్దేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ నెల 24వ,తేదీగా నివేదికలు సమర్పించాలని తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా నివేదికలు రూపొందించాలని తెలిపారు.నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను ఎన్నికల విభాగం అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,ఆర్డీఓ అలివేలు, తహసిల్దార్ మల్లికార్జున్,ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రి ఉత్సవాలకు మంత్రులకు ఆహ్వానం

**-జోగులాంబ ఆలయ కమిటీ సభ్యులు**

**-ఈనెల 22 నుండి అక్టోబర్ 2 వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయి**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 19:**ఐదవ శక్తిపీఠమైనటువంటి జోగులాంబ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనై ఉన్నాయి.కాబట్టి శరన్నవరాత్రి ఉత్సవాలకు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సతీమణి మహాలక్ష్మి జోగులాంబ ఆలయ కమిటీ సభ్యులు కలిసి. జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయము నందు అలంపూర్ లో ఈ నెల22నుండి అక్టోబర్ 2 వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు జరగనై ఉండగా ఈ ఉత్సవాలకు వేలాది భక్తులు పెద్ద ఎత్తున రావడం జరుగుతుంది అని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ని, పర్యాటక సాంస్కృతిక, ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు ని,పశు సంవర్ధక, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని శరన్నవరాత్రి ఉత్సవాలకు రావాలని శుక్రవారం రోజున హైదరాబాదులో మర్యాదపూర్వకంగా మంత్రులను కలిసి ఆహ్వానం పలికిన జోగులాంబ దేవాలయ కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, నాగా శిరోమ, జగదీశ్వర్ రెడ్డి,జగన్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మోహన్ నాయుడు,విశ్వనాథ్ రెడ్డి ఏ.వెంకటేశ్వర్లు,గోపాల్ సరస్వతి, పురేందర్ నాగ శిరోమణి,కమిటీ ఆలయ వేద పండితులు డి. జానకిరామ్ శర్మ, తదితరులు ఉన్నారు.

# కొప్పునూర్ గ్రామ పారిశుద్ధ్య కార్మికుల కృషి అభినందనీయం



**చిన్నంబావి, మండలం సెప్టెంబర్ 19 (ప్రజా సాక్షి):** చిన్నంబావి మండలంలోని కొప్పునూర్ గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా గ్రామాన్ని శుభ్రంగా ఉంచడంలో విశేషంగా కృషి చేస్తున్నారు. గత మూడు నెలలుగా జీతాలు అందకపోయినా వారు తమ విధులను విస్మరించకుండా రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు పరిశుభ్రత పనుల్లో నిమగ్నమై ఉంటున్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కాలువల శుభ్రపరిచే కార్యక్రమం, రోడ్లపై పేరుకుపోయిన చెత్త తొలగించడం, గుంతల్లోని మట్టి, చెత్త తొలగించి నీరు నిల్వ కాకుండా చూడడం వంటి పనులు జరుగుతున్నాయి. అదనంగా వర్షాకాలం నేపథ్యంలో మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి చర్యలు తీసుకుంటున్నారు. అధికారులు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ, సిబ్బందికి అవసరమైన సూచనలు ఇస్తున్నారు. గ్రామ ప్రజలకు కూడా పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించి, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను రహదారులపై కాకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త బిందెల్లో వేయాలని సూచించారు.గ్రామ ప్రజలు పారిశుద్ధ్య కార్మికుల కష్టాన్ని అభినందిస్తూ, వారి కృషి వల్ల గ్రామంలో ఆరోగ్యకర వాతావరణం నెలకొంటోందని తెలిపారు. కార్మికుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే జీతాలు విడుదల చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.